ఆంధ్రజ్యోతి

# ప్రసూతి ఆస్పత్రికి నాప్కిన్ వెండింగ్ మిషన్



నాప్కిన్ వెండింగ్ మిషన్‌ను విరాళంగా అందిస్తున్న లావణ్య

తిరుపతి వైద్యం, జూన్ 21: తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి వచ్చే పేద మహిళల కోసం నాప్కిన్ వెండింగ్ మిషన్‌ను మెడికో అబ్రాడ్ సంస్థ డైరెక్టర్ లావణ్య విరాళంగా అందించారు. దీనిని ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ భారతికి అందజేశారు. అనంతరం లావణ్య మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు, అవగాహన లోపంతో ఇప్పటికీ ఆ మూడు రోజులూ పాత వస్త్రాలనే ఉపయోగించడం వలన కొన్ని రకాల గర్భకోశవ్యాధుల బారిన పడుతున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. రుయా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చినబాబు అభ్యర్థన మేరకు తాను నాప్కిన్ వెండింగ్ మిషన్‌ను విరాళంగా ఇచ్చానన్నారు. ప్రస్తుతం ఒకేసారి 40 నాప్కిన్స్ ప్యాకెట్ పొందేలా మిషన్ ఏర్పాటు చేశామని, త్వరలో దీనికంటే పెద్ద మిషన్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రసూతి ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ భారతి మాట్లాడుతూ కేవలం రూ.5కే నాప్కిన్ పొందవచ్చన్నారు.

**Page No:- 3, Date: 22/06/2018, Friday**
**Chittoor Edition**